

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 28, మార్చి 2025

4 పేజీలు




# రంజాన్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరణి



ఈ నెల 31వ తేది జరిగే రంజాన్ ప్రార్థనల కోసం ఈద్గా మైదానంలో మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కార్పోరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సహాయ కమిషనర్ అమరయ్య, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. గురువారం ఉదయం మైదానంలో జరుగుతున్న పనులను పరిశీలించి శనివారం నాటికి పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. ముస్లీంలను అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి తెలిపారు. నెల రోజుల పాటు ఎంతో నిష్టతో అల్లాను ముస్లీంలు ప్రార్థించడం ఆనవాయితీగా వస్తోందని ఆయన చెప్పారు. ముస్లీంల ప్రార్థనలు ఫలించాలని ఆయన కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అల్లా దయ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ముస్లీం సోదరులు, రైల్వే శాఖ మధ్య నలుగుతున్న ఈద్గా మైదాన సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్లు ఎస్ కే బాబు, నరసింహాచ్చారి, ఈద్గా కమిటీ సభ్యులు, తదితరలు పాల్గొన్నారు.

### వచ్చే ఏప్రిల్ లోపు లాటరీ పద్ధతిలో

# ఒకటిన్నర సెంటు స్థలం శెట్టిపల్లి పెండింగ్ లబ్దిదారులకు అందిస్తాం

**ఇన్చార్జి మంత్రి మరియు మునిసిపల్ శాఖ మంత్రులు**

**శెట్టిపల్లి భూ పరిష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**



తిరుపతి, మార్చి 27: దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న శెట్టిపల్లి భూ సమస్యల పరిష్కార దిశలో గౌ. ముఖ్యమంత్రి చొరవతో పరిష్కార దిశగా అన్ని చర్యలు చేపట్టామని, వచ్చే ఏప్రిల్ లోపు శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఒకటిన్నర సెంటు స్థలం కేటాయించి అందిస్తామని, శెట్టిపల్లి భూ పరిష్కారానికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రులు అనగాని సత్యప్రసాద్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సు నేపథ్యంలో విజయవాడలో గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా కలెక్టర్ శెట్టిపల్లి పెండింగ్ అంశాలు తీసుకెళ్లగా, వెంటనే ముఖ్యమంత్రి స్పందించి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి గారికి, మున్సిపల్ శాఖ మంత్రి గారికి, సీసీఎల్ఏ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, తిరుపతి జిల్లా కలెక్టర్, తిరుపతి నగరపాలక కమిషనర్ మరియు విసి తుడా లు కలిసి వెంటనే సమన్వయ సమావేశం నిర్వహించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఆ నేపథ్యంలోనే నేడు గురువారం విజయవాడలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, సి సి ఎల్ ఏ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, విసి తుడా ఎన్ మౌర్య లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు శెట్టిపల్లి భూ సమస్యల పెండింగ్ అంశాలు, క్లియరెన్స్ కావాల్సిన అంశాలపై జిల్లా కలెక్టర్ పూర్తిగా నివేదించారు. ఈ సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ మాట్లాడుతూ ఒకటిన్నర సెంటు స్థలం శెట్టిపల్లి పెండింగ్ లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఏప్రిల్ నెల ఆఖరి లోపు కేటాయించాలని ఆదేశించారు. అలాగే ఇతర అంశాలపై క్లియరెన్స్ మరియు రావాల్సిన జీఓ లపై కలెక్టర్ సంబంధిత కార్యదర్శులకు ప్రతిపాదనలు పంపి త్వరితగతిన జీవోలు వచ్చే విధంగా పర్యవేక్షించాలని, సంబంధిత కార్యదర్శులు తదనుగుణంగా పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు.

# ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించింది





**ఎన్డీఏ పాలనలో ప్రజలందరికీ మంచే జరుగుతుంది**

**మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయం**

**2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి**

కుప్పం,మార్చి 27 మనం న్యూస్: ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించిందని, కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు గారి పాలనా సామర్థ్యం గురించి రాష్ట్ర ప్రజలకు తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారంటే అందుకు చంద్రబాబు గారిపై ఉన్న నమ్మకమే కారణమన్నారు. 2వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మోడల్ కాలనీ, కృష్ణదాసపల్లి, జరుగు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. మహిళలు తమపై తాము నమ్మకం పెట్టుకుని ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు.

అందరికీ సంక్షేమం ఎన్నికల్లో గెలుపు కోసం కొందరు సాధ్యం కాని హామీలు ఇస్తారు. కానీ చంద్రబాబు చెప్పారంటే చేతల్లో చేసి చూపిస్తారు. ప్రజలు కాస్త ఓపిక పట్టాలి. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయి. ఒక ఇండస్ట్రీ తీసుకురావాలంటే అంత ఆషామాషీ కాదు. 2019 తర్వాత చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ నిలిచేది. పోలవరం పూర్తయ్యేది. రాష్ట్రాన్న చంద్రబాబు గారు నిలబెడతారు. రాష్ట్రమంతటా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు, సోలార్ ప్యానల్స్ ఏర్పాటు సహా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ నీటి సమస్య తీర్చేందుకు వీలైనంత త్వరగా హంద్రీనీవా పూర్తిచేసి అందరికీ నీరు అందిస్తారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఏం చేసిందో ప్రజలు,ఎారిశ్రామివేత్తలకు తెలుసు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయిపై ఉక్కుపాదం మోపారు.

**డ్వాక్రాతో మహిళల జీవితాల్లో వెలుగులు**

ఇక్కడికి వచ్చిన మహిళలందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు. మహిళలు ఒకసారి చెబితే చాలు చక్కగా వింటారు. మహిళల్లో నాయకత్వ లక్షణాలు ఉండబట్టే కుటుంబాన్ని తీర్చిదిద్దుతున్నారు. మహిళల కోసం సీఎం చంద్రబాబు అనేక పథకాలు అమలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో మగవారిని మించి విజయాలు సాధించాలని చంద్రబాబు గారు కోరుకుంటూ ఉంటారు. మహిళలు డబ్బు కోసం ఇబ్బంది పడకూడదని, వారు ఆర్థికంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతోనే డ్వాక్రా సంఘాలు స్థాపించారు. ఒకప్పుడు వందా , రెండు వందల కోసం ఇతరులపై ఆధారపడిన స్త్రీలు నేడు బ్యాంకు లావాదేవీలు స్వయంగా చూసుకునే స్థాయికి చేరారంటే అది చంద్రబాబు గారు తీసుకొచ్చిన డ్వాక్రాతోనే సాధ్యమైంది. మగవాళ్లతో సమానంగా ఉద్యోగాలు చేస్తూనే ఇంటి బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తిస్తున్నారు. పిల్లల చదువులు చూసుకుంటున్నారు. వ్యాపారంలోకి రాకముందు నేను ఇంటి నుంచి బయటకు రావాలంటేనే సిగ్గుపడేదాన్ని. వచ్చాక నేను ఏమైనా చేయగలను అనే ధైర్యం బిజినెస్ లోకి అడుగుపెట్టాకే వచ్చింది. మీ గౌరవం కోసం మీరు పనిచేయండి. మహిళలు తమ సంపాదనను ముందుగా వారి అవసరాలకు వినియోగించుకోవాలని నారా భువనేశ్వరి అన్నారు.

### కల్తీ మరియు నకిలీ ఆహార పదార్థాల విక్రయదారులపై,

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు

**ప్రజలు మరియు నిత్యం తిరుపతి వచ్చే భక్తులు పర్యాటకుల ఆరోగ్యం ప్రాధాన్యత: జెసి శుభం బన్సల్**




తిరుపతిటౌన్, మార్చి27,మనం న్యూస్: ప్రజలు మరియు నిత్యం తిరుపతి వచ్చే భక్తులు పర్యాటకుల ఆరోగ్యం ప్రాధాన్యతగా కల్తీ మరియు నకిలీ ఆహార పదార్థాల విక్రయదారులు, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గారు ఫుడ్ సేఫ్టీ మరియు స్టాండర్డ్స్ అథారిటీ వారి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 అనుసరించి తిరుపతి జిల్లా నందు వివిధ రకాలైన నాణ్యత లేని ఆహార పదార్థాలను అమ్ముచున్న వ్యాపారులు, తయారీదారులు మరియు హోటల్స్ వారిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వివిధ రకాలైన వ్యాపార స్తులపై నమోదు చేయబడిన వివిధ కేసులను విచారించుట జరిగినది. ఆ విచారణలో సంబంధిత వ్యాపారులకు మొత్తం ఒక లక్షా 38 వేల రూపాయలు జరిమానా విధించుట జరిగినది. శ్రీకాళహస్తికి చెందిన ఏజెన్సీ షాపు నందు నిలువ ఉన్న ఆహార పదార్థాలు కలిగి ఉండుట వలన సదరు వ్యాపారికి 20వేల రూపాయలు జరిమానా విధించుట జరిగినది. సబ్ స్టాండర్డ్ ఐస్ క్రీమ్స్ అమ్ము వ్యాపారులకు 30000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. బ్యాచ్ నెంబరు, తయారు తేదీ లేకుండా తినుబండారములు అమ్ముచున్న షాపులకు 10000 రూపాయలు జరిమానా విధించడం జరిగినది. వివిధ హోటల్లలో సరియైన నాణ్యత ప్రమాణములు లేని పెరుగు కస్టమర్లకు సప్లై చేసిన హోటల్లకు కూడా జరిమానా విధించిచడమైనది, తయారీ తేదీ బ్యాచ్ నెంబరు ఎక్స్పైరీ తేదీ లేకుండా విక్రయించుచున్న పరోటా చపాతి తయారీదారులకు 15 వేల రూపాయలు జరిమానా విధించుట జరిగినది. కోట మండలంలో గల సూపర్ మార్కెట్ నందు ఎక్స్పైరీ అయిన వివిధ రకాల చాక్లెట్లను కలిగి ఉండుట వలన పదివేల రూపాయల జరిమానా విధించడం జరిగినది. తిరుపతి నగరం నందు గల ఒక బార్ అండ్ రెస్టారెంట్ వంటగది నందు ఎక్స్పరి కాబడిన మసాలా పౌడర్లను కలిగిన బార్ నకు 20 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. మరొకరికి సబ్ స్టాండర్డ్ పాలు విక్రయించిన కేసులో 20000 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా గౌరవ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి నగరం నందు ప్రతి ఒక్క ఆహార పదార్థాలు అమ్మువారు, తయారీదారులు, హోటల్స్ నందు విక్రయించు వారు అందరూ తగు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారము నిర్వహించుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ వారి లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని లేనియెడల పది లక్షల రూపాయలు వరకు జరిమానా విధించబడునని తెలియజేశారు. జెసి గారు ఫుడ్ సేఫ్టీ అధికారులను మరింత ఉధృతంగా దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు మరియు నిత్యం తిరుపతి వచ్చే భక్తులు పర్యాటకులు ఆరోగ్యం ప్రాధాన్యంగా పనిచేయవలసిందిగా కోరారు. కల్తీలు మరియు నకిలీ ఆహార పదార్థాలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మద్దిలేటి, ఫుడ్ సేఫ్టీ అధికారులు జగదీష్, నర్మద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తిరుమల శ్రీవారికి వెల్లువలా విరాళాలు అందిస్తున్న భక్తులు

**లిఒకేరోజు టీటీడీలోని వివిధ ట్రస్టులకు రూ. 2.45 కోట్లు విరాళాలు అందజేసిన భక్తులు**



తిరుమల మార్చి 28,మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఉమ్మడి ప్రభుత్వ హాయంలో గడచిన కొన్ని నెలలుగా తిరుమల తిరుపతి దేవస్థానంలోని వివిధ ట్రస్టులకు విరాళాలు వెల్లువలా అందుతున్నాయి. గడిచిన 10 రోజులలోనే దాదాపుగా రూ.30 కోట్లకు పైగా టీటీడీ లోని వివిధ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించారు. తాజాగా గురువారం రోజున వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు రూ.2.45. కోట్లు విరాళంగా అందించినట్లు అధికారులు తెలిపారు. విరాళాలు అందించిన భక్తుల వివరాలు ఇలా ఉన్నాయి చెన్నైకు చెందిన జీనేశ్వర్ ఇన్ ఫ్రా వెంచర్స్ సంస్థ ప్రతినిధులు టీటీడీ నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర నిత్య అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళంగా అందించారు. శ్రీలంకకు చెందిన మరో దాత కూడా శ్రీ వెంకటేశ్వర నిత్య అన్నప్రసాదం ట్రస్టుకు మరో రూ. కోటి విరాళంగా అందించారు. నోయిడాకు చెందిన పసిఫిక్ బీపీవో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీ వెంకటేశ్వర ప్రాణ దాన ట్రస్టుకు రూ.45 లక్షలు విరాళంగా అందించింది. ఈ విరాళాలకు సంబంధించిన డీడీలను దాతలు తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీ.ఆర్ నాయుడు, అదనపు కార్యా నిర్వాహణాధికారి సి.హెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలను టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు, టిటిడి అదనపు కార్య నిర్వహణ అధికారి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి అభినందించి సత్కరించారు.



# యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు కార్యవర్గం

2.4.2024 తారీఖున ప్రమాణ స్వీకార విషయమై విజయవాడ హోటల్ ఐలాపురం నందు నూతన చైర్మన్ తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరసింహా యాదవ్ రాష్ట్ర బీసీ సెల్ మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ గారు మరియు 8 మంది రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్స్ పలువురు యాదవ సంఘం నాయకులు సమావేశం అవడం జరిగింది.

# స్నేహ మిస్సింగ్ ను చేధించాలని ఎస్పీని కోరిన ఎమ్మెల్యే అధిమూలం.



సత్యవేడు, మార్చి 27,మనం న్యూస్.యువతి స్నేహ మిస్సింగ్ కేసును తొందరగా చెదించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలం, పాండూరు కు చెందిన ఎం.స్నేహ మిస్సింగ్ కేసును వెంటనే చేదించిబాధితకుటుంబాన్నిఆదుకోవాలని కోరారు.మహారాల స్నేహ (26) ఈ నెల 25వ తేదీ సూళ్లూరుపేట ఆసుపత్రికి వెళ్లి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేస్ నమోదయ్యింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకొని కేసును త్వరగా చేధించాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కేసు కు సంబంధించి ఇప్పటికే విచారణ ప్రారంభించామని, ప్రత్యేక బృందం ద్వారా చేదించే ప్రక్రియను ముమ్మరం చేశామని ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఎమ్మెల్యే ఆదిమూలం కు వివరించారు. నారాయణవనం మండలం కైలాసనాథ కోన లో పర్యాటకుల తాకిడి రోజురోజుకు ఎక్కువవుతుందని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే యువకుల కట్టడికి పోలీస్ అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలని ఎస్పీని ఎమ్మెల్యే కోరారు. తమ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన పోలీస్ స్టేషన్ లలో పోలీస్ వాహనాలు (జిప్) లు దుస్థితికి చేరుకుందని, వాటి స్థానంలో కొత్త వాహనాలను కేటాయించాలని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎస్పీ పై రెండు అంశాలను పరిశీలించి తప్పక ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.అనంతరం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఎమ్మెల్యే ఆదిమూలం శాలువా కప్పి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# గురుదక్షిణా మూర్తికి హారతులు.

శ్రీకాళహస్తి, మార్చి 27,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వరాలయం లోని గురుదక్షిణా మూర్తికి విశేష పూజలు, అభిషేకం చేశారు. ప్రత్యేక అలంకరణ లు చేసి హారతులు సమర్పించారు.



%వాన్% 3,గురుదక్షిణా మూర్తికి హారతులు సమర్పిస్తున్న అర్చకులు.

## రికార్డింగ్ డ్యాన్సుల వెనుక ఎస్ఐపై కుట్ర..!!



కురబలకోట, మార్చి 27. మనం న్యూస్: మండలంలోని ముదివేడు తిరుణాలలో రికార్డింగ్ డ్యాన్సుల హల్ చల్ వెనుక కుట్ర కోణం దాగి ఉన్నట్లు వెల్లడవుతోంది. తిరుణాల పరిధిలోని కొన్ని పల్లెల్లో రికార్డింగ్ డ్యాన్సులు జరిగినట్లు ప్రచారంలో ఉన్నా అశ్లీల డ్యాన్సులు వేసింది లేదని గ్రామస్థులు కూడా చెబుతున్నారు. ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ ఇటీవల మండలంలో గంజాయి, మద్యం బెల్ట్ షాపులు అరికట్టారు. పైగా అధికార పార్టీ వారి బెల్ట్ షాపులపై కూడా పచ్చపాతం లేకుండా కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో అధికార పార్టీలోని ఓ వర్గం ఎస్ఐకి వ్యతిరేకంగా దుష్ ప్రచారం చేపట్టారు. చేయని రికార్డింగ్ డ్యాన్సులను చేసినట్లుగా వైరల్ చేయడం వారి పనేనని విచారణలో తెలుస్తోంది. రికార్డింగ్ డ్యాన్సర్లు ఎక్కడో ఎప్పుడో వేసిన డ్యాన్సులను కూడా ముదివేడు జాతరలో వేసినవిగా హల్ చల్ చేయిస్తున్నారు. ఇదంతా ఎస్ఐపై ఉన్న కోపంతో దుష్ప్రచారానికి ఒడిగట్టారు. వాస్తవానికి విచ్చల విడిగా డ్యాన్సులు జరగలేదని గ్రామస్థులే చెబుతున్నారు. ఇదంతా ఓ పథకం ప్రకారం అధికార పార్టీలోని ఓ వర్గంతో పాటు గిట్టని వారు పనిగట్టుకుని దుష్ ప్రచారం గావిస్తున్నట్లు లోతుగా చేసిన విచారణలో వ్యక్తమవుతోంది. ఒకరకంగా చెప్పాలంటే నిజం నిందలు మోస్తోంది. అబద్ధం అందలమెక్కి ఊరేగుతున్నట్లుగా రికార్డింగ్ డ్యాన్సుల వ్యవహారం ఉంటోంది. చేయని తప్పుకు ఎస్ఐని బాధ్యులను చేయాలని చూడడం ఆదిశగా ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా లోతైన విచారణ జరిపితే అసలు విషయాలు బయటపడే అవకాశం ఉందని వ్యక్తమవుతోంది.

## రాష్ట్రీయ గోకుల్ మిషన్ లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం

### పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ మురళీమోహన్.

బంగారుపాలెం మార్చి 27. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలో 27 -03 -2025 గురువారం ఉదయం 8:30 గంటలకి సంక్రాంతి పల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామం నందు మండలంలోని లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ మురళీమోహన్ ప్రారంభించారు. పై కార్యక్రమం వెటర్నరీ డిపార్ట్మెంట్ ఎ డి డాక్టర్ అస్మిత్, వారి డాక్టర్లతో కలిసి నిర్వహించారు . సంక్రాంతి పల్లి పంచాయతీ పరిధిలోని మిట్టపల్లి,వడ్డేవాని చెరువు,నూనెగుండ్లపల్లి గ్రామాల్లోని ఆవులను, లేగ దూడలను తీసుకొచ్చి వాటికి ఇంజక్షన్లను ఇచ్చి, పశువుల వచ్చే గర్భకోస వ్యాధులను పరీక్షించి చికిత్స చేశారు. పశువులలో వచ్చే బొక్కు పరాన జీవులను నివారించ డానికి మందులను పిచికారి చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉత్తమ దూడలను ఎంపిక చేసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఎన్ పీ జయచంద్ర నాయుడు , క్లస్టర్ ఇంచార్జ్ ఎన్ పీ ధరణి, జాయిన్ డైరెక్టర్ డాక్టర్ ఆరిఫ్, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ ఆసిఫ్, డాక్టర్ విజయ మోహన్, డాక్టర్ ఝాన్సీ,డాక్టర్ సుబ్బారావు, వి ఎల్ ఓ నాయక్, జె విఓ లీలావతి, పాల్గొని విజయవంతం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్ధన్, స్థానిక సర్పంచి రమేష్, లోకనాథ నాయుడు, సంక్రాంతి పల్లి హరిబాబు, బేరిపల్లి పెరుమాళ్,తుంబకుప్పం రమేష్, మదుపోలూరు సూరి, రైతు నాయకులు రాజేంద్రనాయుడు, కురప్పల్లి రాజేంద్రనాయుడు, పాల్గొన్నారు.

## తవణంపల్లి ఎంపీపీ పీఠం దక్కించుకున్నపట్నం ప్రతాప్ రెడ్డి.

### మాజీ ఎమ్మెల్యే సునీల్ వైసీపీ నాయకులు వారి ఆధ్వర్యంలో సన్మానం

### మండల ప్రజలకు అన్ని విధాల న్యాయం చేస్తాం ఎంపీపీ

బంగారుపాలెం తవణంపల్లి మార్చి 27 మనం న్యూస్. పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం గురువారంఎంపీపీ ఎన్నికల్లో ఈ ఎన్నికల్లో ఎంపీపీగా తవణంపల్లి మండలం పట్నం ప్రతాపరెడ్డికి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు. ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి.మాట్లాడుతూ మండలంలో 14 వైఎస్ఆర్ పార్టీ ఎంపీటీసీలు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఏక తీర్మాన నిర్వహించారు. గెలిచిన పట్నం ప్రతాప్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్. మండల కన్వీనర్ హరి రెడ్డి. మండల నాయకులు హరికృష్ణ రెడ్డి. పెదబాబు. రాజశేఖర్ రెడ్డి. పరమేష్ రెడ్డి. రవి రెడ్డి. రమణారెడ్డి. రంజిత్ రెడ్డి. మధు రెడ్డి. ఉమామహేశ్వర్ రెడ్డి. బాబి. మధు కుమార్. ధనంజయ రెడ్డి. మునిరాజు. సుధాకర్. పరదేశి. చిట్టిబాబు చిన్నయ్య.అనంత కుమార్. రఘుపతి రాజు. సన్ముగం. జగన్నాథం. సపరేష. ఇంపనాదం. ప్రసాద్. రాజా. తిమ్మాజి పల్లి విజయ్ కుమార్ రెడ్డి. పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున నూతన ఎన్నికైన పట్నం ప్రతాప్ రెడ్డికి పూలమాలవేసి సాలవలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంపీపీ హాల్లో మీడియా మిత్రులతో మాట్లాడుతూ మేము అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు. మండలంలో ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించే విధముగా తన వంతుసహాయ సహారా అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నాటుబాంబు పేలి కుక్క మృతి.



చౌడేపల్లి మార్చ్ 27 మనం న్యూస్.: చౌడేపల్లి మండలం దుర్గసముద్రం పంచాయతీలో నాటుబాంబు పేలి పెంపుడు కుక్క మృతి చెందింది రాజులూరుకి చెందిన వ్యక్తి గ్రామ సమీపంలో గొర్రెల మేపుతుండగా గొర్రెల తో పాటు కుక్క కాపలాగా వచ్చింది ఈ క్రమంలో వేటగాళ్లు ఏర్పాటుచేసిన నాటుబాంబు పేలాడంతో కుక్క తల తీవ్రంగా గాయపడి అక్కడే మృతి చెందింది విషయం తెలుసుకున్న పోలీస్ ఘటన స్థలానికి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు

## ఆసుపత్రికి వైద్య పరికరాలు విరాళం.



చౌడేపల్లి మార్చ్ 27 మనం న్యూస్: హిందూస్తాన్ కోకాకోలా బేవరేజెస్ ఆధ్వర్యంలో ఆసుపత్రికి వైద్య పరికరాలను విరాళంగా అందించారు గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్ థియేటర్ కు 3 లక్షల రూపాయలు విలువ చేసే 6 పరికరాలను ఉచితంగా అందించారు ఎయిర్ కండిషనర్ ఏసీ మానిటర్ మందుల ట్రాలీ ఓ టి హెడ్ లాంప్ ఆటోక్లేవ్ మెషిన్ హైడ్రాలిక్ ఓ టి టేబుల్ స్టాఫ్ పేషెంట్లకు ఉచితంగా టాయిలెట్స్ నిర్మిస్తున్నారు వీరికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు కార్యక్రమంలో కోకా కోలా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్లు వినయ్ శ్రీనివాస్ జెరూషా జి పవన్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సదుం ఎంపీపీగా మాధవి ఏకగ్రీవంగా ఎన్నిక



మనం న్యూస్ సదుం మార్చి 27: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండల ఎంపీపీ గా మాధవి ఎన్నికయారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో పాలమంద ఎంపీటీసీ మాధవి ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన బి ఎల్లప్ప మృతి చెందడంతో ఎన్నిక నిర్వహించారు .స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి పలమనేరు ఆర్డిఓ భవాని ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో పాలమంద ఎంపీటీసీగా ఉన్న మాధవి నీ అందరు ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆమె చేత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. జడ్పీటిసి సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు ధనుంజయ రెడ్డి, అమరావతి పుత్రాజు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచులు మల్లికార్జున్ నాయుడు ,మనోహర్ రెడ్డి, మురళీ రెడ్డి,వెంకటరమణ,శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ బాబురెడ్డి ,ఎంపీటీసీ సభ్యులు విజయలక్ష్మి, మల్లికార్జున ,మంగమ్మ, స్వరూప, శ్రీలత, వైసిపి మండల ప్రెసిడెంట్ రెడ్డెప్ప రెడ్డి,నాయకులు రవికుమార్ రెడ్డి,రాంబాబు, శివారెడ్డి,రవి ,వాసులు అభినందించారు. ఎంపీడీవో హరిబాబు, తాసిల్దార్ మారుప్ హుస్సేన్, ఎస్ఐ షేక్షావలిలు ఎన్నికలు సజావుగా జరిపేందుకు ఏర్పాటు చేశారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పై సమగ్రహ విచారణ చేయాలి

### సీబీఐ విచారణకు డిమాండ్. తిరుపతి పాస్టర్స్ ఫెలోషిప్




తిరుపతి మార్చి 27 మనం న్యూస్ : తిరుపతి జీవకోన షెకినా చర్చి నందు తిరుపతి పాస్టర్స్ ఫెలోషిప్ వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్రా తెలంగాణా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన క్రైస్తవ సువార్తికుడు ప్రవీణ్ పగడాల గత 25 వ తేదీ తన బైక్ మీద రాజమండ్రి నుండి వెళుతూ దివాన్ చెరువు దగ్గర ప్రమాదం సంభవించి మరణించారన్న సంగతి విన్న క్రైస్తవ సమాజం తీవ్ర నిరాశకు గురియై శోక సంద్రంలో మునిగిపోయారు. అయినా గొప్ప బైబిల్ పండితుడు. పేదలకు తమ సొంత ఖర్చులుతో సహాయం చేస్తు, అనేక మంది అనాధులకు తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించారు. అయితే ఆయన మరణించిన విధానం చూడగా అది ప్రమాదం కాదు హత్య జరియుండవచ్చుననని అక్కడ ఆక్సిడెంట్ జరిగిన స్థలాన్ని పరిశీలించగా అనుమానం వ్యక్తమైంది. క్రైస్తవ సమాజమంతా ఎలుగెత్తి నిరసన చేయగా పోలీసులు శాఖా వారు అనుమానాస్పద మరణముగా కేసు నమోదు చేసుకొని క్రైస్తవ నాయకుల సమక్షంలో పోస్ట్ మార్టం చేసారు. పోస్ట్ మార్టం అయిన తరువాత ఎస్పీ, హెూం మంత్రి, ముఖ్యమంత్రి అనుమానాస్పద మృతిగా పరిగణిస్తూ డిపార్ట్మెంట్ కమిటీ వేసి తీవ్ర విచారణ చేసి న్యాయం చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. అయితే తిరుపతి పాస్టర్స్ ఫెలోషిప్ డిమాండ్ చేస్తు ఏదో విచారణ మాటలతో పరిమితం కాకుండా నిజం నిగ్గుతేల్చి క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సెక్రటరీ జైపాల్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజం మంచి వ్యక్తిని కోల్పోయామని బాధను వ్యక్తం చేసారు. బీఎస్పీ పార్టీ నాయకులు వెంకట్ ప్రవీణ్ పగడాలా మరణం సందేహాలు ఉన్నాయని సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పాస్టర్.సగేయు, అజరయ్య, దిలీప్ కుమార్, పీటర్, పీరారెడ్డి, జెర్నియా, తిమోతి దేవర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## 27 వారాలకే పుట్టిన శిశువుకు అత్యాధునిక మైన వైద్యం అందించి

### కాపాడిన పి ఈ ఎస్ ఆసుపత్రి వైద్య బృందం



కుప్పం మార్చి 27 మనం న్యూస్: పి ఈ ఎస్ ఆసుపత్రి సంబంధించి చిత్తూరు జిల్లా, ఎస్ ఆర్ పురం మండలం, జంగాలపల్లి గ్రామము కు చెందిన రోషిని మరియు మక్బుల్ దంపతులు డెలివరీ కొరకు 18వ తేదీన కుప్పం పి ఈ ఎస్ఆసుపత్రి నందు అడ్మిట్ అయినారు. డాక్టర్లు రోగిని పరీక్షించి శిశువు బరువు చాల తక్కువ ఉన్నదని ,తల్లికి బిడ్డకు ఎటువంటి ప్రమాదం జరగకుండా కాపాడేందుకు తల్లికి ముందస్తు డెలివరీ ఏర్పాట్లు చేసి, ప్రసవం కల్పించారు . సాధారణంగా 40 వారములు నిండిన తరువాత ప్రసవం చేస్తారు .కానీ తల్లికి 27 వారములకే నొప్పులు రావడంతో, తల్లి బిడ్డకు అటువంటి ప్రమాదం జరగకుండా కాపాడేందుకు తల్లికి ముందస్తు డెలివరీ చేయాల్సి వచ్చింది. 18 రోషిని మగ శిశువుకు జన్మ నిచ్చింది. ఆ సమయములో శిశువు యొక్క బరువు కేవలం 740 గ్రాములు మాత్రమే . కానీ శిశువు అనేక రుగ్మతలు (ఇన్ఫెక్షన్, అధికరక్త హీనత శ్వాసకోశ వ్యాధులు,కన్ను అభివృద్ధి లోపం, నరాల బలహీనత మరియు అతి తక్కువ బరువు) కలిగిఉండడంతో శిశువును వెంటనే ఎన్ ఐ సి యూ కి తరలించి శిశువును అత్యుత్తమ వైద్య మరియు నర్సింగ్ సంరక్షణతో పాటు శిశువు ఆరోగ్య పరిస్థితిని తల్లి దండ్రులకు నిరంతరం వివరించడం జరిగినది . ఆసుపత్రి నందు సుమారు మూడునెలలుగా వైద్య సేవలు పొందుతున్నారు .ప్రస్తుతము శిశువు బరువు 1.5 కె జి ఉన్నట్లు డాక్టర్లు నిర్ధారించారు . పై వైద్య సేవలన్నియు పిల్లల విభాగాధిపతి హెచ్ ఓ డి డా రాజేంద్ర నాయుడు , హరిచంద్ర (ప్రొఫెసర్) ఎన్ ఐ సి యూ,ఇంచార్జి డాదీప్తి మరియు వైద్య బృందం ఆధ్వర్యంలో జరిగినది. పై వైద్య సేవలన్నియు మెడికల్ సూపరింటెండెంట్ డాసుబ్రమణ్య ఎన్ కె గారి మార్గదర్శకములో చేసి విజయవంతం చేయడమైనది . నిరంతరం వైద్య సేవల ఒదించి తల్లీబిడ్డలను సురక్షితంగా కాపాడిన వైద్య బృందాన్ని పి ఈ ఎస్ యాజమాన్యం అభినందించింది.

### తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ ఎన్నికల్లో

## ఘన విజయం సాధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.

### చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అభినందనలు వెల్లువ




తిరుపతి మార్చి 27 మనం న్యూస్:తిరుపతి రూరల్ మండలం యంపిపి ఎన్నికలో గురువారం వైఎస్సార్ సిపి అభ్యర్థి మూలం చంద్రమోహన్ రెడ్డి (మూలం బాబు)ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గతంలో వైఎస్ఆర్ సీపీ ఎంపీపీగా వున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రాజీనామా చేసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడంతో ఖాళీ అయిన ఎంపీపీ స్థానానికి గురువారం ఎన్నక నిర్వహించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయడంతో తిరుపతి రూరల్ ఎంపీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మూలం చంద్రమోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. మండలంలో మొత్తం 37 మంది ఎంపీటీసీ సభ్యులు వుండగా అందులో 34 మంది హాజరు కావడంతో ఎన్నిక నిర్వహణకు చర్యలు తీసుకున్న అధికారులు.

తిరుపతి రూరల్ మండలం నుంచి ఎంపీపీగా ఒకే వ్యక్తి 'బి' ఫాం అందించడంతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఎంపీటీసీలు.ప్రత్యేక సమావేశానికి హాజరైన 34మంది ఎంపీటీసీల్లో 33 మంది ఎంపీటీసీల ఆమోదం తెలపడంతో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి మూలం చంద్రమోహన్ రెడ్డిని ఎంపీపీగా ప్రకటించిన ఎన్నికల అధికారి.ఎంపీటీసీల ఆమోదంతో ఎంపీపీగా ఎన్నికైన మూలం చంద్రమోహన్ రెడ్డికి డిక్లరేషన్ అందించి, అక్కడికక్కడే ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల అధికారి.ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడంతో జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి... మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హెూరెత్తించిన ఎంపీటీసీలు.మోహిత్ రెడ్డి నాయకత్వంలో తిరుపతి రూరల్ ఎంపీపీ అభ్యర్థిని గెలిపించుకోవడంతో సంబరాలు చేసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు.టపాకాయలు పేల్చి, రంగులు చల్లుకుంటూ మోహిత్ రెడ్డిని ఊరేగించుకుంటూ తమ ఆనందోత్సాహాలను పంచుకున్న పార్టీ శ్రేణులు.హైకోర్టు ఆదేశాలతో పోలీసుల భారీ భద్రత నడుమ విజయవంతంగా పూర్తి చేసిన తిరుపతి రూరల్ ఎంపీపీ ఎన్నిక. హైకోర్టు ఆదేశాలతో వైఎస్ఆర్ సీపీ ఎంపీటీసీలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన పోలీసులు, ఎంపిపి ఎన్నిక ప్రారంభం నుంచి ముగిసేంత వరకు భారీ భద్రత కల్పించిన తిరుపతి పోలీసులు. తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో జరిగిన హిసాత్మక సంఘటనలు దృష్టిలో ఉంచుకుని ముందుగానే హైకోర్టును వైఎస్సార్ సిపి నేతలు ఆశ్రయించారు.తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరాచారి పర్యవేక్షణలో భారీ భద్రతను ఏర్పాటు చేసి ఎన్నికలను పూర్తి చేశారు. వైఎస్ఆర్ సీపీ ఎంపీపీ అభ్యర్థి విజయోత్సాహంలో పాలు పంచుకున్న చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి.ఎంపీడీవో కార్యాలయం నుంచి తుమ్మలగుంటకు చేరుకుని చెవిరెడ్డిని కలసి నూతన ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు వి.మాదవరెడ్డి, వి.యశోదలతో పాటు ఎంపీటీసీలు. నిజాయతీగా నిలబడి పార్టీ సూచించిన వ్యక్తిని ఎంపీపీగా గెలిపించిన ప్రతి ఒక్క ఎంపీటీసీని అభినందించిన మాజీ ఎమ్మెల్యేచెవిరెడ్డి.చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ పటిష్టతకు పనిచేస్తామని, ఎంపీపీ విజయం తమ బాధ్యతగా తీసుకున్నట్టు స్పష్టం చేసిన ఎంపీటీసీలు.

## రళమైన సంస్కృతంలో తెలుగు వారికి అర్థమయ్యేలా అన్నమయ్య సంకీర్తనలు

### ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ హైస్కూల్ అధ్యాపకులు శ్రీమతి సుహాసిని



తిరుపతి(టీటీడీ),మార్చి27,మనం న్యూస్: శ్రీ తాళ్లపాక అన్నమయ్య వర్ణనా వైచిత్రి నిరుపమానమని, సరళమైన సంస్కృతంలో తెలుగు వారికి అర్థమయ్యేలా అన్నమయ్య సంకీర్తనలు రచించినట్లు ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ హైస్కూల్ అధ్యాపకులు శ్రీమతి సుహాసిని పేర్కొన్నారు. అన్నమయ్య 522వ వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో గురువారం సాహితీ సదస్సులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆచార్య సుహాసిని 'అన్నమయ్య సంకీర్తనలు - సంగీతం' అనే అంశంపై ఉపన్యసిస్తూ, అన్నమయ్య అలతి అలతి పదాలతో దాదాపు 80 సంకీర్తనలను సంస్కృతంలో రచించినట్టు తెలిపారు. సంస్కృత కవులకు తెలుగు భాష రాకపోయినా పరవాలేదని, తెలుగు కవులకు మాత్రం తప్పకుండా సంస్కృతం తెలిసి ఉండాలన్నారు. అన్నమయ్య పద ప్రయోగ నిపుణత అనితర సాధ్యమన్నారు. శరణాగతి, లోకనీతి, వేదాల్లోని సారాన్ని కలిపి అన్నమయ్య తన సాహిత్యాన్ని సృష్టించారని చెప్పారు. యావత్ భక్తి సాహిత్యంలో అన్నమయ్యకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. అన్ని మంత్రాల సారం శ్రీ వేంకటేశ్వర మంత్రంలో ఉందంటూ స్వామివారిపై ఎనలేని భక్తిని చాటారని ఆయన వివరించారు. యావత్ భక్తి సాహిత్యంలో అన్నమయ్యకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు.

తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు శ్రీ దామోదర నాయుడు " అన్నమయ్య - శ్రీ వేంకటేశ్వర శతకం " అనే అంశంపై మాట్లాడుతూ అన్నమయ్యకు పద్యం రాయగలిగిన పాండిత్యం ఉన్నా సామాన్య ప్రజల స్థాయిని దృష్టిలో ఉంచుకుని పదకవిత్వానికి పెద్దపీట వేశారని చెప్పారు. ఈ శతకంలోని అన్నమయ్య పద్యశైలి, సొబగులు అద్భుతమని తెలియజేశారు. అనంతరం గుంటూరు జిల్లా లేమల్లపాడు యం.టి.ఎస్ పాఠశాల డా.రవికృష్ణ " శ్రీ వేంకటేశ పదములలో విశేషాంశములు " అనే అంశంపై ఉపన్యసిస్తూ, శరణాగతి, లోకనీతి, వేదాల్లోని సారాన్ని కలిపి అన్నమయ్య తన సాహిత్యాన్ని సృష్టించారని చెప్పారు. యావత్ భక్తి సాహిత్యంలో అన్నమయ్యకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. అన్ని మంత్రాల సారం శ్రీ వేంకటేశ్వర మంత్రంలో ఉందంటూ స్వామివారిపై ఎనలేని భక్తిని చాటారన్నారు. అన్నమయ్య జీవిత విశేషాలను పరిశీలిస్తే తెలుగునాట భాగవత శిఖామణులుగా, భాగవతోత్తములుగా గుర్తింపు పొందారని వివరించారు. అంతకుముందు ఉదయం 9 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు మధుసూదనరావు బృందం సంగీత సభ నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు తిరుపతికి చెందిన రంగనాథ్ బృందం సంగీత సభ, రాత్రి 7 నుండి 8.30 గంటలకు వరకు తిరుపతికి చెందిన శ్రీమతి మంజుల బృందం హరికథ గానం నిర్వహించనున్నారు.

**తాళ్ళపాక ధ్యానమందిరం......**

తాళ్ళపాక ధ్యానమందిరం వద్ద గురువారం సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీమతి కవిత, బాలాజి బృందం సంగీత సభ, రాత్రి 8 నుండి 9.30 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీనివాస్ బృందం హరికథ గానం చేయనున్నారు.

అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద..... రాజంపేట-కడప హైవేలో ఉన్న 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద గురువారం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీమతి విజయలక్ష్మీ,శ్రీనివాస కుమార్ బృందం అన్నమయ్య కీర్తనలను ఆలపించనున్నారు. రాత్రి 8 నుండి 9.30 గంటల వరకు తిరుపతికి చెందిన రమ్యకృష్ణ బృందం హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి(టీటీడీ),మార్చి27,మనం న్యూస్:తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో మార్చి 30న ఉగాది ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీ గోవిందరాజస్వామి వారి సన్నిధితో పాటు ఆలయ ప్రాంగణంలోని ఇతర ఆలయాల గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. మార్చి 30వ తేదీ ఉగాది సందర్భంగా సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు ఆస్థానం వైభవంగా జరుగనుంది. ఆలయ ప్రాంగణంలోని శ్రీ పుండరికవల్లి అమ్మవారి ఆలయం నుండి నూతన వస్త్రాలు తీసుకువచ్చి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం ఆలయంలో పంచాంగ శ్రవణం, ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, అర్చక బృందం పాల్గొన్నారు.



## పీలేరు గ్రామ పంచాయతీకి 4284500 ఆదాయం.

పీలేరు మార్చి 27మనం న్యూస్: పీలేరు మేజర్ గ్రామ పంచాయతీకి జరిగిన వేలంపాటలో4284500ఆదాయం.గురు వారం పంచాయతీ కార్యాలయం సమావేశమందిరంలో డీపీవోమదనపల్లి నాగరాజఆధ్వర్యంలో జరిగిన వేలం పాటలో వారపు సంత 28 లక్షల 25 వేలకు అశోక్ రెడ్డి దక్కించుకోగా, దినసరి కూరగాయల మార్కెట్ నజీర్ అహ్మద్ 555000 రూపాయలకు, ప్రైవేట్ బస్టాండ్కు బషీర్ అహ్మద్ 602000 రూపాయలకు, జంతు వధ శాలనుషరీఫ్ 302500 రూపాయలుకు దక్కించుకున్నారు. గ్రామపంచాయతీకి మొత్తం ఆదాయం 42 లక్షల 84,500 ఆదాయంవచ్చినట్టు ఈఓ గురుంమోహన్ తెలిపారు.

## వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నై , బెంగళూరు ఇండస్ట్రియల్

### కారిడార్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్



తిరుపతిటౌన్,మార్చి 27,మనం న్యూస్: వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, సిబిఐసి అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరం నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ డిఆర్ఓ నరసింహులు సంబంధిత అధికారులతో కలిసి వైజాగ్ చెన్నైఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులలో భాగమైన పలు ఇండస్ట్రియల్ కారిడార్ నీటి సరఫరా పనులు, రోడ్లు, విషయాలు తదితర అంశాలపై విసిఐసి, రెవెన్యూ, నీటిపారుదల, తదితర శాఖల వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన వాటర్ పైప్ లైన్ పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్ట్ కు సంబంధించి భూసేకరణ సదరు అంశాలపై అధికారులు దృష్టి పెట్టి త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గురునాథం నియామకం.



బుచ్చినాయుడుకండ్రిగ, మార్చి 27,మనం న్యూస్.వైయస్ఆర్ సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా బి యన్ కండ్రిగ మండలానికి చెందిన ఉగ్గుమూడి గురునాథం ని ఆ పార్టీ అధిష్టానం నియామకం చేసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. పార్టీ అభివృద్ధి కి అంకిత భావం తో పనిచేస్తామన్నారు. పలవురు వైకాపా నేతలు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మునిశేఖర్ రెడ్డి కర్మక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బి ఎం ఎస్ ఆర్.



తొట్టంబేడు, మార్చి 27,మనం న్యూస్. మండలంలోని కంచనపల్లి గ్రామం ముని శేఖర్ రెడ్డి కర్మ క్రియలు గురువారం నిర్వహించారు. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.కార్యక్రమంలో తొట్టంబేడు మండలం ఇంచార్జ్ ఉన్నాం వాసుదేవ నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు, శ్రీరాముల్ రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు సాధనమున్న రాయల్,బుల్లెట్ జయ శ్యామ్, చంద్ర రాజు,అల్లూరయ్య, వయ్యాల మనోహర్ రెడ్డి, ముని రెడ్డి వల్లం గోపి,తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా యువజన అధ్యక్షులుగా సురేష్ నియామకం



శ్రీకాళహస్తి, మార్చి 27,మనం న్యూస్. శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్సీపి యువజన అధ్యక్షుడిగా సురా సురేష్ నియామకం అయ్యారు.గురువారం శ్రీకాళహస్తి వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు అంజూరు తారక శ్రీనివాసులు వారి మిత్రబృందం ఘనంగా సూరా సురేష్ ని సన్మానించారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు సాధనమున్న రాయల్,బుల్లెట్ జయశ్యామ్ మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, వైయస్సార్సీపి పార్టీ నాయకులు కొల్లూరు హరినాథ్, మొగరాల గణేష్, ఎం.ఆర్ మురళి యాదవ్, మైనంపాటి మస్తాన్, వేలూరు రమేష్, ధన, కళ్యాణ్, ముని కుమార్, ప్రసాద్, ఈశ్వర్ సాయి, మనోజ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

%వాన్% 1,సురేష్ కి అభినందనలు తెలు



## ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ..

కర్నూలు మార్చి 27 :కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సమాచార భవన్ నందు అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేసిన అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి ఆనంద్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎండా నాక వాననక న్యూస్ కవరేజ్ నిమిత్తం ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా న్యూస్ కవరేజ్ నిమిత్తం జర్నలిస్ట్ లు వెళ్తుంటారని, ఈ వేసవికాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వలన జర్నలిస్టులు వడదెబ్బ తగలకుండా ఉండాలనే ఆలోచనతో మా ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోపీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోనే కాకుండా మిగతా నియోజకవర్గాల్లో కూడా పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు మీసాల రామస్వామి, మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో జర్నలిస్ట్ అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బి ఆనంద్ కుమార్ జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణి చెయ్యడం చాలా శుభ పరిణామమని, ఈ సందర్భంగా అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.రవి, వలి, రంగస్వామి, శివశంకర్, సురేష్, రమేష్,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాల ను విడుదల

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం సి ఆర్ భవన్ నందు

కర్నూలు మార్చి 27 :ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు




పి రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం లో మాట్లాడుతూ వ్యవసాయం సంక్షోభంలో పడిన దృష్ట్యా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు రైతులకు పంట రుణాలు మాఫీ చేయాలని 90 శాతం సబ్సిడీకే ఎరువులు విత్తనాలు అందజేయాలని పండించిన పంటలకు గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలని 60 సంవత్సరాల నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఈ డిమాండ్ల అమ లుకు ఈ జాతీయ రైతు సదస్సు ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తామని ప్రభుత్వాలు స్పందించకపోతే భవిష్యత్ రైతు ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య జిల్లా కార్యదర్శి పంపనగౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రైతు సంఘంజిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీల బిల్లులు వెంటనే చెల్లించాలి

కర్నూలు మార్చి 27 :ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు డిమాండ్ చేశారు. కల్లూరు మండలం చెట్ల మల్లాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు గత పది వారాలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించే విధంగా ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు ఉపాధి హామీ పథకానికి తగినన్ని నిధులు కేటాయించలేదని అన్నారు 1,50,000 కోట్లు నిధులు కేటాయించవలసి ఉండగా కేవలం 84 వేల కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని అన్నారు ఉపాధి పనులు ఈ రెండు నెలల కాలంలో వేగవంతం చేయాలని కోరారు కల్లూరు మండలం లోని చెరువుల పూడిక తీయడం లాంటి పనులను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి కూలీలకు కనీస వేతనం 600 రూపాయలు ఉండాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు కల్లూరు మండల కార్యదర్శి మధు మండల నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.


## బీసీలు సామాజిక సేవలో ముందుండాలి, బత్తుల లక్ష్మీకాంతయ్య, చంద్రకళ బాయిని సన్మానించిన బీసీ నేతలు.

కర్నూలు మార్చి 27 బ్యూరో :బీసీలు సామాజిక సేవలో ముందుండాలని బీసీ రిజర్వేషన్ల



పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య అన్నారు.కర్నూల్ నగరంలోని బిర్లా కాంపౌండ్ శశికాంత్ ప్లాజాలో బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి కార్యాలయంలో. సామాజిక సేవా రంగంలో సేవలందించిన కర్నూల్ నగరమునకు చెందిన. జె చంద్రకళా భాయ్ పాండి చ్చేరిలోని యూనివర్సిటీ వారు, డాక్టరేట్ ఇవ్వడం సందర్భంగా బీసీ నేతలందరూ చంద్రకళా భాయ్ గారిని సన్మానించడం జరిగింది. పేదరిక నిర్మూలనకు, విద్యాభివృద్ధికి, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రతిఫలం ఆశించకుండా స్వచ్ఛందంగా సేవ చేస్తుంటే, ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీసీ నేత గడ్డం రామకృష్ణ సిహెచ్ మద్దయ్య అయ్యన్న యాదవ్ చంద్రశేఖర్ యాదవ్ బోయ శ్రీనివాసులు ఉయ్యాలవాడ శీను తదితరులు పాల్గొన్నారు.

## టేకుమంద ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ



బంగారుపాళ్యం మార్చి 27 మనం న్యూస్ :చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం టేకుమంద ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు క్రీడా సామగ్రిని మండలంలోని నలగాంపల్లికి చెందిన ఎన్.పి.విక్రమ్ కుటుంబ సభ్యులు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ బాషా,టిడిపి యువత అధ్యక్షుడు రమేష్,బెజవాడ నవీన్,చందు,టి.కె.హరిప్రసాద్,ఎస్సి సెల్ అధ్యక్షుడు రవి,మణి స్థానిక టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నలుగురు నిందితుల అరెస్ట్.

కలికిరి మార్చి 27 మనం న్యూస్ :: కలికిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గడీ గ్రామంలో మైనర్ బాలికను జుబేర్ అనే యువకుడు అపహరించి అత్యాచారం చేశాడన్న ఫిర్యాదు మేరకు గతంలో ఫోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే.. నిందితుడికి సహకరించిన మరో ముగ్గురు యువకులపై కూడా కేసు నమోదు చేసిన పోలీసులు ఎట్టకేలకు బుధవారం నలుగురు నిందితులను అరెస్టు చేశారు. సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు .. వాల్మీకిపురం మండలం మర్రిపాడు లో గల రెడ్డి భాష మ్యాంగో గార్డెన్ లో నిందితులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు రాయచోటి ఎస్డీపీవో కొండయ్య తన సిబ్బంది తో వెళ్లి జుబేర్, బిలాల్, మునీర్, నూరుల్లా లను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వారిని వాల్మీకిపురం సివిల్ కోర్టు లో హాజరుపరిచినట్లు తెలిపారు. జడ్జి నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## పనగల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

### సిపిఎం అన్నమయ్య జిల్లా కమిటీ డిమాండ్




మదనపల్లి, మార్చి 27,మనం న్యూస్.:క్రైస్తవ బోధకులు పనగల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపియం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం స్థానిక సిపియం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 25న రాజమండ్రిలో క్రైస్తవ బోధకులు పనగల ప్రవీణ్ మృతి చెందిన ఘటనపై ప్రజల్లో అనేక అనుమానాలున్నాయని అన్నారు. ప్రవీణ్ క్రైస్తవ మత ప్రచారం చేస్తున్నాడనే కారణంతో కొంతమంది దుండగులు ఆయన మృతికి కారణమయ్యారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని వివరించారు. గతంలో జరిగిన కొన్ని ఘటనలు, తనను హత్య చేయొచ్చని ప్రవీణ్ వ్యక్తం చేసిన అనుమానం దీనికి బలమైన ఆధారాలు చూపుతున్నాయని తెలిపారు. ప్రవీణ్ మృతి చెందిన ప్రాంతాన్ని పరిశీలించిన అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మైనారిటీలకు రక్షణగా సిపిఎం ఉంటుందని భరోసా ఇచ్చారు.

## తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి.

### కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.





### సిఐటియు డిమాండ్

మదనపల్లి, మార్చి 27,మనం న్యూస్.: తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, కోశాధికారి టి.హరిశర్మ లు డిమాండ్ చేశారు. గురువారం తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల సమావేశం మదనపల్లి ఆసుపత్రి వద్ద జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, కోశాధికారి టి.హరింద్రనాథ్ శర్మ లు మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ డ్రైవర్ల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయని వారికి సరైన వేతనాలు కూడా ఇవ్వడం లేదని వారి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల అందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మార్చి 31వ తేదీ అరబిందో సంస్థ కాంట్రాక్ట్ రద్దు కావడంతో మరో కాంట్రాక్ట్ వస్తే పాత ఎంప్లాయిస్ ను కొనసాగించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 7850 ఇస్తున్నారని ఈ జీతాలతో కుటుంబాలను పోషించుకోవడం ఎలా అని ప్రశ్నించారు. డ్రైవర్లందరకు కనీస వేతనం అమలు చేయాలని పిఎఫ్ యాజమాన్యం తరఫున కట్టారని వాహనాలు మరమ్మత్తురు ప్రభుత్వాన్ని చేయించాలని కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నేడు ఉన్నటువంటి ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలి నిత్యవసర సరుకులు ధరలు ఇళ్ల అద్దెలు స్కూల్ ఫీజులు ఇవి అవి అని తేడా లేకుండా ప్రతి వస్తువు విపరీతమైన ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితుల్లో ఉన్నది కనుక తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాన్ని అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. గత కొన్నేళ్లుగా అనుభవం కలిగిన డ్రైవర్లు డెలివరీ అయిన మహిళలను సురక్షితంగా తీసుకెళుతున్నటువంటి వారిని కాంట్రాక్టర్ మారినప్పుడు తొలగించాలని చూస్తే సిఐటియు చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగరాజు, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు వి.కృష్ణప్ప, పి.గంగాధర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ చొరవతో గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు తరలింపు

**రేణిగుంట మార్చ్ 27,2025 మనం ప్రతినిధి**



గన్నవరం నుండి ప్రత్యేక విమానంలో రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి అ వ య ు వ ా ల ు చేరుకున్నాయి.అనంతరం రోడ్డు మార్గమున గ్రీన్ ఛానల్ ద్వారా తిరుపతి పద్మావతి చిల్డ్రన్స్ ఆ స ు ప త ్ర ి క ి తరలించారు. గుంటూరు ఆసుపత్రిలో బ్రెయిన్ డెడ్ పేషంట్ అవయవ దానానికి ముందుకు వచ్చారు.ఆసుపత్రి వైద్యులు అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణదానం చేసే అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేష్ ను కోరారు. తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్ సొంత ఖర్చులతో గుండె తరలింపునకు అవసరమైన ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. తిరుపతిలోని ఆసుపత్రికి గుండె చేరేవరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసేలా సంబంధిత యంత్రాంగంతో కొనసాగించారు